# వందేమాతరం ఉద్యమం

లార్డ్ కర్జన్ 1905లో బెంగాల్‌ను విభజించినందుకు నిరసనగా ప్రారంభమైన రాజకీయ ఉద్యమం 'వందేమాతరం' ఉద్యమంగా పేరు గాంచింది. ఈ ఉద్యమం 1905 నుంచి 1911 వరకూ కొనసాగింది. వందేమాతరం ఉద్యమాన్ని 'స్వదేశీ ఉద్యమం' అని కూడా అంటారు. బాలగంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ తదితరులు జాతీయోద్యమంలో ప్రాచుర్యం పొందారు. 'వందేమాతరం' దేశభక్తి పూరితమైన గేయాన్ని 'బంకిం చంద్ర ఛటర్జీ' రచించారు.

1938 నవంబరు 30న భారతదేశ నాయకులందరినీ ఆకర్షించినరోజది. ఉస్మానియా విశ్వవిద్యాలయం వసతి గృహంలో విద్యార్థులంతా వందేమాతరం ఉద్యమం స్ఫూర్తితో వందేమాతరం గీతాలాపన చేసినందుకు ప్రభుత్వం నిషేధించింది. అనేక మంది విద్యార్థులు దీన్ని వ్యతిరేకించారు. మహబూబ్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఈ కళాశాలను స్వామీవివేకానంద 1893లో సందర్శించడం విశేషం. 1938 వందేమాతరం ఉద్యమంలో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి అనేక మంది విద్యార్థులను బహిష్కరించారు. హాస్టల్ గదులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ ఉద్యమం 1938 డిసెంబరు 10వ తేదీ వరకూ విద్యార్థులు సమ్మె కొనసాగించారు. డిసెంబర్ 12న ఉస్మానియాలో 350, సిటీ కాలేజీలో 70, గుల్బర్గా కళాశాలలో 370, మహబూబ్ నగర్‌లో 120 మంది విద్యార్థులను విద్యాసంస్థల నుంచి బహిష్కరించారు. ఈ ఉద్యమంలో పి.వి.నరసింహారావు, హయగ్రీవాచారి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బి.ధర్మభిక్షం, వందేమాతరం రామచంద్రరావు వంటి వారు విద్యార్థి నాయకులుగా ప్రముఖపాత్ర వహించారు. రామచంద్రారావు జైల్లో వందేమాతరం గేయం ఆలపించటంపై జైలు అధికారులు అభ్యంతరం తెలిపారు. తనపై పడుతున్న ప్రతి లాఠీదెబ్బకు గాయాలై, రక్తం కారుతున్నా, స్పృహతప్పి, నేలకు ఒరిగేవరకూ ఆయన 'వందేమాతరం' నినాదం ఆపలేదు. అందుకే 'వందేమాతరం' రామచంద్రరావు ఇంటిపేరుగా మారింది. వీరేకాకుండా అచ్యుతరెడ్డి, హరిహర్‌రావు దేశ్‌పాండే, వి.కె.రెడ్డి పాల్గొన్నారు. ఆనాటి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రధాని సర్ అక్బర్ హైదరి.

హైదరాబాద్ ప్రజలు సాగించిన నిజాం వ్యతిరేక పోరాటంలో ఎందరో నాయకులు జాతీయ నాయకులయ్యారు. వీరిలో బహుభాషా కోవిదుడు పి.వి. నరసింహారావు, డాక్టర్ ఎం.చెన్నారెడ్డి ముఖ్యులు. పి.వి.నరసింహారావు దేశప్రధానిగా పనిచేశారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్తు

1943లో కాళోజీ నారాయణరావు హైదరాబాద్‌లో స్థాపించారు. ఈ పరిషత్తు తెలంగాణలో తెలుగు భాషా ఉద్యమాన్ని చేపట్టింది. అనేక గ్రంథాలు ద్వారా తెలంగాణ ప్రజలను ఉత్తేజపర్చింది. జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంస్థ నేటికీ అనేక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. భారతదేశం 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం సంపాదించినా, హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సెప్టెంబర్ 17, 1948 వరకూ పోరాటం సాగించవలసి వచ్చింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

**1. 'స్వామీ వివేకానంద' హైదరాబాద్ ఎప్పుడు సందర్శించారు?**

ఎ) 1890 బి) 1891 సి) 1893 డి) 1800

**2.ఆంధ్ర సారస్వత పరిషత్తు 1943లో హైదరాబాద్‌లో ఎవరు స్థాపించారు?**

ఎ) కాళోజీ నారాయణరావు బి) ఎం. చెన్నారెడ్డి

సి) సురవరం ప్రతాపరెడ్డి డి) రావి నారాయణ రెడ్డి

**3.నిజాం నవాబు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను ఏ సంవత్సరం వరకు నిషేధించాడు?**

ఎ) 1940 వరకు బి) 1946 వరకు

సి) 1928 వరకు డి) 1938 వరకు

**4.హైదరాబాద్‌లో 'వివేకవర్థినీ' పాఠశాలను ఏ సంవత్సరంలో స్థాపించారు?**

ఎ) 1906 బి) 1903 సి) 1902 డి) 1900

**5.1892లో హైదరాబాద్‌లో ఆర్యసమాజం శాఖను ఎవరు ప్రారంభించారు?**

ఎ) పండిట్ నరేంద్ర జీ బి) శంకర రెడ్డి

సి) కేశవరావ్ కొరాట్కర్ డి) స్వామీ నిత్యానంద సరస్వతి

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| | C | A | B | A | D |

SAKSHI